సామాన్యుని సమాధి

శృంగాటకంలో నాయకుడి శిలావిగ్రహం. అందరూ ఢక్కీతో గ్రద్దాంజలు అర్పించారు ఒక పెద్దమనిషి. ఈ విగ్రహ నిర్మాణానికి ఒక కోటిరూపాయలు ఖర్చు అయిందని సభా ప్రారంభకులు నివేదించారు.

''ఈ నాయకుడు చాలా గొప్పవాడు'' అన్నాడు ఒక రాజకీయవేత్త.

''అంతా బాగానే ఉందికాని ఈ విగ్రహంలో నాయకుడి మొహం పోలికలు ఎక్కువ కనిపించటం లేదు'' అన్నాడు ఒక సామాన్య ప్రేక్షకుడు.

ఆ ప్రేక్షకుని మాటలు గుసగుసలుగా సభలో వ్యాపించాయి. కంసవధం — కంకణం అని నినదించుకుంటూ సభా ప్రారంభకులు వైకుంఠ గట్టిగా అరిచారు ఉపన్యాస వేదికలో.

ఆవిష్కరింపబడిన ఆ శిలా విగ్రహంపైన ఒక కాకి వాలింది. అంతటిలో తుర్రుమంటూ వేసింది. ఆ రెట్ట ఆ విగ్రహం ముఖారవిందం మీద పడింది.

అది గమనించిన ఒక రాజకీయ భక్తుడు 'హాష్' అని కాకిని పారద్రోలేడు. అయితే ఆ భక్తుడు మరో పెట్టి. ఆ విగ్రహం ఎత్తుకు అందుకోలేక విగ్రహం ముఖం మీద రెట్టదారా తడవ లేకపోయినా కార్యాడు.

సభ సమాప్తమయింది. జనం ఏమిటిరాని వారు వెళ్లిపోయారు.

ఆ నాయకుడు బ్రతికున్నరోజుల్లో మద్య నిషేధం అమలు జరపాలని వాదించారు. శీలానికి ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో బిచ్చగాళ్లు ఉండకూడదన్నారు. అందరికీ ఉపాధి కల్పించాలన్నారు. ఏ రకమైన దొంగతనమైనా హర్షించేది లేదన్నారు. అందుకే ఆయన చనిపోయాక, జ్ఞాపకం చిహ్నంగా ఈ విగ్రహం నిర్మించారు. అయితే దీనికి కోటి రూపాయలు ఖర్చు అవుతుందా అన్నారు జనం. ఆ కోటి ఖర్చులో ఎంత చీకటి ఖర్చో అని జనం అంతర్మథనం.

చీకటి పడింది. మునిసిపాలిటీ వారి విద్యుద్దీపాలలో విగ్రహం కొత్తది కాబట్టి మెరుస్తోంది. ''జగదేకమాయా బ్రతుకే మాయా'' అంటూ ఒకడు తాగి తూలుతూ ఆ విగ్రహం దగ్గర కూర్చున్నాడు. ''ఏమండి నాయకుడు గారూ ఎందుకంత కోసం! మీకూ ఒక చుక్కయివ్వనా'' అంటూ వెకిలిగా నవ్వాడు ఆ తాగుబోతు. ఆ నాయకుడి విగ్రహం ఏమనుకుందో పక్కనే ఉన్న వెలుగుతున్న ఎడ్వర్టయిజుమెంట్ ఎర్రలైటులో ముఖం ఎర్రబారి పోయింది.

ఎక్కనే మర్రిచెట్టు. గాలి జోరుగా వీస్తోంది. కిలకిలలాడుకుంటూ ఒక వీధి రౌడీ మరో వీధి విలాసినితో అక్కడకు వచ్చాడు. దూరంగా పోలీసు ఈలధ్వని గమనించి ఆ విగ్రహం చాటుకు ఇద్దరూ చేరారు. పోలీసులు ఈల వేసుకుంటూ రోడ్డుమీద పోయారు. విగ్రహం చాటున ఉన్న వారిని గమనించకుండా.

ఆ నాయకుడి పాదాలవద్ద వాలారు వారిద్దరూ. గాఢ పరిష్వంగంలో విగ్రహం నీడలో మత్తులో తేలుతూ మైమరిచారు వారిద్దరూ కొద్దిసేపు. నీధి విలాసిని చేతిలో రెండు రూపాయలు ఖంగుమన్నాయి. వీధి రౌడీ లుంగీ దులుపుకొని 'టాటా' అంటూ నిష్క్రమించాడు.

వీధి విద్యుద్దీపం తెల్ల వెలుగు నాయకుడి వదనం మీద పడింది. ముఖం తెల్లబోయినట్లనిపించింది.

పెద్దమీసాలు, నల్లనిముఖం, గిరిజాల జుట్టు, గళ్ల లుంగీ, జనేసు, మొలకు కత్తి ఈ ఆకారంలో ఒకడు బండి లాగుతూ అటు చేరాడు. బండిని ఆపి విగ్రహం చేరువలో నిలిపాడు. రాత్రి రెండుగంటలు, దూరాన రైల్వేస్టేషన్ గడియారం మోగించింది.

మొలసంచిలోంచి సుత్తీ, ఉలీ తీశాడు. నాయకుడి పాదాలచుట్టూ ఉలీ, సుత్తీ పడిపడిగానచేశాయి. విగ్రహ పీఠం పైకి ఎక్కి నాయకుడిని కౌగిలించుకున్నాడు. ఆ కౌగిలిలో నాయకుడిని కదిలించేశాడు. పీకకు తాడు కట్టి మెల్లగా విగ్రహాన్ని వంచి స్తంభం నుంచి విడదీసి, బండిపై చేర్చాడు. నిట్టూర్పు విడిచాడు. ''కోటి రూపాయల విలువా దీనిది!'' అంటూ నవ్వుకున్నాడు. ఈ ఊరి నాయకుడికి ఇందులో వాటాదేనికి? అనుకున్నాడు.

విగ్రహం బండిపై పడుకోపెట్టి గుడ్డకప్పాడు. టైర్ల చక్రాలబండి గబగబా పరుగెత్తింది. వీధిమలుపు దాటి.

తర్వాత పోలీసులు జాగ్రత్తగా గస్తీకాసారు ఈలలు వేసుకుంటూ ఆరోడ్డుమీద. అయితే రోడ్డు వైపే కాని ఎటూ చూడలేదు వారు—వారికి గస్తీ ప్రధానం కనుక.

దగ్గుతూ, తూలుతూ, చింపిరిజుట్టుతో చేతికర్ర టక్కు టక్కుమనిపిస్తూ భుజాన జోలెతో ఒక ముష్టివాడు ఆవైపు నడిచాడు. ఒక పెద్ద చెట్టూ, ఎక్కనే నాయకుడి విగ్రహ స్థలం చూసి మెల్లగా చేరాడు. విగ్రహం స్తంభం కింద నడుం వాల్చాడు.

దగ్గు తెరలు తెరలుగా వచ్చింది. ముష్టివాడి శరీరం వణికి పోయింది.

వేగుచుక్క పొడిచింది.

తూర్పున తొలితెలి రేఖలు ప్రసరించాయి.

జనం తిరుగుసాగారు.

''అరే నాయకుడి విగ్రహ మేదీ!'' అన్నాడొకడు.

''అరే ఎవరో ముష్టివాడు—కింద చచ్చి పడున్నాడు'' అన్నాడు మరొకడు.

నాయకుడి విగ్రహం పోయిందన్న వార్త గుప్పుమంది.

పోలీసులు వచ్చారు. అంతా పరిశీలించారు. పరిశోధన ప్రారంభించారు.

నాయకులూ వచ్చారు. సానుభూతి చూపారు— నాయకుడి విగ్రహం పోయిందంటారు.

చచ్చిన బిచ్చగాడిని మున్సిపాలిటీవారు ఊడ్చేశారు.

సంపత్సరాలు గడిచినా నాయకుడి విగ్రహం దొరక లేదు.

కాని అక్కడ ముష్టివాళ్ళు చేరి కాలం గడుపుతున్నారు కొందరు తమ అంతిమయాత్రా స్థలంగా దాన్ని మార్చుకుంటున్నారు. కాకులు అరుస్తూ నిలిపిస్తున్నాయి. కుక్కలు ఎక్కనే నిలిచి సానుభూతి చూపుతున్నాయి.

-శ్రీ పోతుకూచి సాంబశివరావు

తెలుగు సాహిత్యంలో ప్రాసంగిక వ్యాసాలు

"ప్రతిభావంతులయిన రచయిత లన లోనుగుపడటంతో, పాండిత్య ప్రదర్శితో రసపట్టు ప్రచురించటానికి చేసే విందు వ్యాసం—'' అని లాక్షణికులు అంటారు.

పరిశీలనా సౌలభ్యం కోసం రెండు భాగాలుగా వ్యాసాలను వర్గీకరిస్తే మొదటిది సాహిత్య వ్యాసం రెండోది ప్రాసంగిక వ్యాసం. ప్రాసంగిక వ్యాసానికి లోతైనకన ఆలంబనం. దేశ పరిస్థితులన్నీ హాస్య ధోరణిలో, రచయిత వ్యంగ్యం, విమర్శ, గత చేష్ట ఎదుట కూర్చుని మాట్లాడుతున్న ధోరణిలో రచనలయంగా మన ముందు ఉంచినట్లయితే, దానిని ప్రాసంగిక వ్యాసంగా భావించ వచ్చు. పాటకులను మెప్పించే విషయంలో సాహిత్య వ్యాసకర్త కన్నా, ప్రాసంగిక వ్యాసకర్తకే ఇబ్బందులు అధికం. సాహిత్య వ్యాసంలో మాదిరిగా ప్రాసంగిక వ్యాసంలో చర్చించ వలసిన విషయం నిర్దుష్టంగా ముందు ఉండదు. కుక్కిసిబ్బెల మొదలుకొని, కువాయుత్రోలో ఎండకాలం వరకూ దేని మీద నయినా వ్రాయవచ్చును. రాసింది రమణీయంగా ఉన్నదా, లేదా అన్నది మాత్రమే ముఖ్యం. ఈ తరహా వ్యాసాలు తెలుగులో బ్రాసిన దాసు వామనరావుగారు ''సరదా సంభాషణా ధోరణిగా, ఇష్టాగోష్ఠిగా ఏనోట కాలక్షేపంగా నివేదించుకున్నా, బాధ్రాగానట్లు ఆస్వాదించుట కున్నా'' రచన చేసినట్లు చెప్పుకున్నారు.

తెలుగులో ఈ ధోరణిలో రచన తొలుత చేపట్టిన వారు పానుగంటి లక్ష్మీనరసింహం గారు. వీరి ''సిద్ధి'' వ్యాసాలు సాహితీ ప్రియులందరికీ సుపరిచితాలు.

వారి పచ్చడి మాట్కు ఉపన్యాసాలు వినడం మరీ అపరాధం. అయితే, జీవితంలో అన్ని రక్కా, ముక్కీల్ని ఎదుర్కొని ధైర్యంగా నిలబడాలంటే అప్పుడప్పుడు అలాంటి ఉపన్యాసాలు వినాలి.'' అంటూ, ఉపన్యాసాల విన్యాసాలను గురించి ముక్కుపాటివారు కులాసాగా చెబుతూంటే ఎప్పుడూ వినాలనే అనిపిస్తుంది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత — అక్షరాశ్యుల సంఖ్య, పత్రికల సంఖ్య, బాగా పెరగడంతో ప్రాసంగిక వ్యాసాలకు ఆదరణ కాస్త పెరిగింది. వినాయకుడివీణ, కుర్చీలో కూనిరాగాలు, కాలక్షేపం, ఆషామాషి, వారం వారం, ఇల్లాలి ముచ్చట్లు, పూటగానం, ఇలాంటి శీర్షికలతో ఈ తరహా వ్యాసాలు వెలువడడం మొదలైంది.

నార్ల వెంకటేశ్వరరావుగారు చక్కటి హాస్యాన్ని చిలకరించగల రసజ్ఞులు. వీరు రచించిన ''మాటా మంతీ'', ''పిచ్చాపాటీ'' గ్రంథాలలో హాస్యప్రధానమైన ప్రాసంగిక వ్యాసాలు ఎన్నో కనబడతాయి. ఒక వ్యాసంలో కాకిని, కోకిలను పోల్చి వివిగట్టుకుని కాకిని సమర్థిస్తారు. ''కాకి బ్రతుకు'', ''కాకి గోల'' లాంటి మాటలను విమర్శిస్తూ కాకి తరఫున వకాల్తా పుచ్చుకుంటారు.

మునిమాణిక్యం వారు 'చుట్ట' మీద వ్రాసిన వ్యాసంలో చుట్టను పరమాత్మ పదార్థం చేసేసి ... అంతటితో ఊరుకోక కళా పూర్వోదయంలో 'ఎంచక నాగ మన మునకు ఇంచుక చుట్టయిన కాసిమ్ము' అని ఉన్నదానికి అర్థం — ఈ ప్రమాణంలో నాకు ఒక్క చుట్ట అయినా తాగుచపలేదని అని చెప్పడం — తమాషాగా ఉంటుంది.

వారు ఎలా పుడితే నేం ... చీలక మర్తి వారి గణపతి అనుకున్నట్లు 'వారు గుణధామ' లయిన శ్రీరామచంద్రులు వారికి ఇది చాలా ఇష్టమైన వస్తువు కదా! —

సరే ఆవకాయ, వారు, అయినాయి. 'చలి'ని గురించిచెప్పుకుందాం. శీతాకాలంలో చలి పెడుతుంది. నేనేవి కాలంలో ఉక్కపోస్తుంది. సాధారణమే ''అయితే మంచి రచయిత చేతిలో పడితే ఇవన్నీ మంచి రచనా వస్తువులుగా మారిపోతాయి''. రావూరు వెంకట సత్యనారాయణరావుగారు తమ 'లషామాషి'లో (ఆంధ్రప్రభ దినపత్రిక) 'చలి' మీద చక్కగా రాశారు. హైదరాబాద్ చలిని గురించి చెబుతూ, అంటూరు కదా చలి దండెత్తున్నప్పుడు రగ్గు కప్పేసుకుని పడుకున్న వ్యక్తి అవతల కోడి మునిగే పని ఉన్నా సుఖంగా పడుకోడానికే ప్రాధాన్యం ఇస్తాడు. అందుచేత చలి కాలంలో వ్యవస్థ కన్నా వ్యక్తికే ప్రాధాన్యం లభిస్తూంది!''

ఆవాల నుంచి అరువు బేరం వరకూ

అతగారి 'ఉపోగానం', పురాణంవారి 'ఇల్లాలి ముచ్చట్ల'ను పేర్కొనాలి. అతగారి 'ఉపోగానం' పుస్తకరూపంలో వచ్చి నప్పుడు ముందుమాట రాస్తూ రచయిత్రి ఇలా అన్నారు. ''ఇందులో ఆవాలు మొదలుకొని అంతర్జాతీయ సమస్యల వరకూ, అచ్చెమ్మగారి అరువు బేరం దగ్గిర్నించి, ఆధ్యాత్మికత కావ్యావేక్షణ వరకూ ఎన్ని విషయాలు చర్చించినా తిరిగి ఒకసారి చూసుకుంటే ఆశ్చర్యం వేస్తుంది'' అని.

''పిల్లాట ఎలాగూ అప్పిచ్చవారు విసుక్కుంటూ ఎడుస్తూ పోయినట్లు నేనూ ఎందుకు? — ఆ బరిగేవోళ్ళేగా అర్థాలు అర్థాక నాట్య ప్రదర్శనం లాగా అనిపిస్తే'' అనడంలో మునిమాణిక్యం రచనా దృక్పథం కనబడుతుంది.

మునిమాణిక్యంవారి ''భార్యను లాంగ దీసుకోవడం ఎలా?'' చదివి ప్రముఖ రాజకీయ శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ''భర్తను లాంగదీసుకోవడం ఎలా?'' అనే వ్యాసం పరంపర వ్రాశారు. ఇందులో రచయిత్రి భర్తలనుకొన్ని వర్గాలుగా విడదీసింది. మూగి భర్తలు, చిటపట భర్తలు, సాధించేభర్తలు, ఈ తరహా మొగుళ్ళందరినీ విడివిడిగా విపరిస్తూ వాళ్ళతో మెలగడం ఎలాగో సోదాహరణంగా చెబుతారు. భర్త చేత వంట చేయించుకోవడానికి కావలసిన చిట్కాలు ఇందులో ఉన్నాయి.

ప్రఖ్యాత కవి, విమర్శకుడు, హేతువాది లాపీ ధర్మారావుగారు ఈ తరహా వ్యాసాలు కొన్ని రాశారు. వీరు రాసిన ''ఆరిండియా అడుక్కుంటినే వాళ్ళ సభ'' అని పుస్తకంలో మనిషివాళ్ళ సమస్యల్ని మానవతా దృక్పథం తోనూ, రచయిత హాస్యంతోనూ, రమణీయంగా చర్చించారు.

ఆఫీసులో మాయల మరాటీ

ఆఫీసుల్లో ఏ పని చెంటనే జరగదు. కాగితం ఒక టేబుల్ మీద నుంచి మరొక టేబుల్ మీదకు నడవడానికి నెలలు, సంవత్సరాలు పట్టవచ్చు. పరిపాలనా యంత్రాంగంలో విశేషానుభవం గల శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి, ఈ కథనంతా 'రెడ్‌టేప్' అని పరిహాసమాడుతారు.

తెలుగువారికి గల హాస్యం బాణీలు కొన్ని

''జగిట్టులో జంటిల్‌మన్ ఎంత లోక అలుసోలుసాడు! జట్కా బండి ఎక్కిన వాడెల్లా జంటిల్‌మన్. సిగిరెట్ నోట బట్టిన వాడెల్లా జంటిల్‌మన్. అవతలి వ్యక్తి అవతలకి పొమ్మన్నప్పటికీ అశ్శుద్ధే అంటూ పెట్టుకున్న వాడూ జంటిల్‌మన్. అటు పైన ఇక సిద్ధ మనుమలకు లోపం వీయ్యనుద్ది?'' అంటూ సాగే పానుగంటి వారి రచన ఈ శతాబ్దపు తొలి భాగాన్ని జీవనదియినా—ఇప్పటికీ చదువుకో వలసిన పరదగానే ఉంటుంది

అసలే కోతి - అందులో అభ్యర్థి

''అసలే కోతి. అందులో కల్లు తాగింది. ఆ పైన తేలుకుట్టింది. దరిమిలాన దెయ్యం పట్టింది. పైగా ఎన్నికలకి అభ్యర్థిగా నిలిచింది! అల్లాగ్గానే ... అసలే మేష్టరు—అందులోనూ తెలుగు మేష్టరు. ఆ పైని — ఇంగ్లీషు బర్రె తెలుగు మేష్టరు ... తెలుగు దేశపు ఇంగ్లీషుబర్రె తెలుగు మేష్టరుగా ఉన్న జీవుడు లోట కూరా కాడలో పురుగు కంటే తీసికట్టు — మనవర్తి లేని వెధవాధమవదుడు కంటే కనిష్టం. ఎన్నికల్లో ఎగబడే బ్రాహ్మణ అభ్యర్థి కంటే క్రింది చెయ్యి.'' — అంటూ 'హాస్య బ్రహ్మ' భమిడిపాటి కామేశ్వరరావు గారు 'రెండో భాష మేష్టరు' అంటే తెలుగు మేష్టరును గురించి ఏనాడో రాసింది చదివితే — ఇప్పటికీ నవ్వు వస్తూనే ఉంటుంది.

''అనలు ఉపన్యాసాలు వినడమే అపరాధం అందులోనూ జిడ్డు, గ్రీజు, జనవనడిలో. వారు ఎలా పుడితే నేం ... చీలక మర్తి వారి గణపతి అనుకున్నట్లు 'వారు గుణధామ' లయిన శ్రీరామచంద్రులు వారికి ఇది చాలా ఇష్టమైన వస్తువు కదా! —

సరే ఆవకాయ, వారు, అయినాయి. 'చలి'ని గురించిచెప్పుకుందాం. శీతాకాలంలో చలి పెడుతుంది. నేనేవి కాలంలో ఉక్కపోస్తుంది. సాధారణమే ''అయితే మంచి రచయిత చేతిలో పడితే ఇవన్నీ మంచి రచనా వస్తువులుగా మారిపోతాయి''. రావూరు వెంకట సత్యనారాయణరావుగారు తమ 'లషామాషి'లో (ఆంధ్రప్రభ దినపత్రిక) 'చలి' మీద చక్కగా రాశారు. హైదరాబాద్ చలిని గురించి చెబుతూ, అంటూరు కదా చలి దండెత్తున్నప్పుడు రగ్గు కప్పేసుకుని పడుకున్న వ్యక్తి అవతల కోడి మునిగే పని ఉన్నా సుఖంగా పడుకోడానికే ప్రాధాన్యం ఇస్తాడు. అందుచేత చలి కాలంలో వ్యవస్థ కన్నా వ్యక్తికే ప్రాధాన్యం లభిస్తూంది!''

ఆవాల నుంచి అరువు బేరం వరకూ

అతగారి 'ఉపోగానం', పురాణంవారి 'ఇల్లాలి ముచ్చట్ల'ను పేర్కొనాలి. అతగారి 'ఉపోగానం' పుస్తకరూపంలో వచ్చి నప్పుడు ముందుమాట రాస్తూ రచయిత్రి ఇలా అన్నారు. ''ఇందులో ఆవాలు మొదలుకొని అంతర్జాతీయ సమస్యల వరకూ, అచ్చెమ్మగారి అరువు బేరం దగ్గిర్నించి, ఆధ్యాత్మికత కావ్యావేక్షణ వరకూ ఎన్ని విషయాలు చర్చించినా తిరిగి ఒకసారి చూసుకుంటే ఆశ్చర్యం వేస్తుంది'' అని.

''పిల్లాట ఎలాగూ అప్పిచ్చవారు విసుక్కుంటూ ఎడుస్తూ పోయినట్లు నేనూ ఎందుకు? — ఆ బరిగేవోళ్ళేగా అర్థాక నాట్య ప్రదర్శనం లాగా అనిపిస్తే'' అనడంలో మునిమాణిక్యం రచనా దృక్పథం కనబడుతుంది.

మునిమాణిక్యంవారి ''భార్యను లాంగదీసుకోవడం ఎలా?'' చదివి ప్రముఖ రాజకీయ శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ''భర్తను లాంగదీసుకోవడం ఎలా?'' అనే వ్యాసం పరంపర వ్రాశారు. ఇందులో రచయిత్రి భర్తలనుకొన్ని వర్గాలుగా విడదీసింది. మూగి భర్తలు, చిటపట భర్తలు, సాధించేభర్తలు, ఈ తరహా మొగుళ్ళందరినీ విడివిడిగా విపరిస్తూ వాళ్ళతో మెలగడం ఎలాగో సోదాహరణంగా చెబుతారు. భర్త చేత వంట చేయించుకోవడానికి కావలసిన చిట్కాలు ఇందులో ఉన్నాయి.

ప్రఖ్యాత కవి, విమర్శకుడు, హేతువాది లాపీ ధర్మారావుగారు ఈ తరహా వ్యాసాలు కొన్ని రాశారు. వీరు రాసిన ''ఆరిండియా అడుక్కుంటినే వాళ్ళ సభ'' అని పుస్తకంలో మనిషివాళ్ళ సమస్యల్ని మానవతా దృక్పథం తోనూ, రచయిత హాస్యంతోనూ, రమణీయంగా చర్చించారు.

ఆఫీసులో మాయల మరాటీ

ఆఫీసుల్లో ఏ పని చెంటనే జరగదు. కాగితం ఒక టేబుల్ మీద నుంచి మరొక టేబుల్ మీదకు నడవడానికి నెలలు, సంవత్సరాలు పట్టవచ్చు. పరిపాలనా యంత్రాంగంలో విశేషానుభవం గల శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి, ఈ కథనంతా 'రెడ్‌టేప్' అని

చరిత్రకందని అమరవీరులు

సూరజ్

బ్రిటిషు ప్రాంతం పేరెత్తగానే ఆ నాడు—అంటే 1942 ఆగస్టులో ఈ ప్రాంతంలో అప్పటి బ్రిటిష్ అధికారి స్మిత్ అమాయక భారతీయుల పట్ల కనబరచిన కసియ్యి విధానం, భారతీయ యువకులనూ, బాల బాలికలనూ పెట్టిన నానా హింసాత్మక చర్యలు మన కండ్ల ముందు మెదలుతాయి. బ్రిటిషు ప్రాంతం యువకులు, యువతులు ధైర్యంతో తమ ప్రాణాలను ఎంత మాత్రం లెక్కచెయ్యక బ్రిటిష్ వారిని ఎదిరించిన సాహసకృత్యాలు మన ముందు మెదలుతాయి.

దేశం కోసం తమ ప్రాణా లర్పించి భారత స్వాతంత్ర్య సాధనికి పునాదిరాళ్ళుగా నిలిచారు ఎందరో అమరవీరులు. పునాదిరాళ్ళు మనకు కనిపించవు అయినా, అవి సాధనికి ఎంతో ముఖ్యమైనవి. దేశం కోసం ప్రాణార్పించి, చరిత్రకు నోచుకోని అమర వీరులంతా భారత స్వాతంత్ర్య సాధనికి పునాదిరాళ్ళలాంటివారే. ఇలాంటి భారత స్వాతంత్ర్య సాధనికి బ్రిటిషు ప్రాంతానికి చెందిన ఎందరో అమర వీరులుకూడా పునాదిరాళ్ళుగా నిలిచారు.

అలాంటి పునాది రాళ్ళలో పేర్కొనదగిన పునాది రాయిలాంటి వా డతను. బ్రిటిషు ప్రాంతం నుండి దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని అర్పించిన అమరవీరు డతను. ఇంకా పదహారు దాటని వయస్సులోనే అద్భుతమైన ధైర్యసాహసాన్ని, త్యాగనిరతిని ప్రదర్శించిన దేశభక్తు డతను. అతనే సూర్యునిలా తేజరిల్లిన స్వాతంత్ర్య సమరయోధుడు సూరజ్.

ఆ దేశభక్తుడు 1940లో—అంటే తన 14 వ ఏటనే వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని 9 మాసాల కఠిన కారాగారశిక్ష అనుభవించాడు.

వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆ బాలుని బందించి కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినప్పుడు ముక్కు పచ్చలారని ఆ బాలునికి శిక్షను విధించడానికి మనస్సొప్పక పట్టుంది. అందుకే తప్పు నొప్పుకుంటే వదిలేస్తానని మేజిస్ట్రేట్ ఆ బాలునితో అన్నాడు. అందుకు ఆ బాలుడు ఎంత గానో విలపించాడు.

ఆ బాలుని దుఃఖాన్ని, ఆవేదనను చూసి అక్కడున్న వాళ్ళంతా అతనికి శిక్ష పడుతున్నందుకు కున్నారు. కాని మేజిస్ట్రేట్ అతని నొక బాలునిగా, అతన్నునిగా లెక్క కట్టనందుకే అతను ఎంతగానో తల్లడిల్లి పోయాడు. తన ఈ ఆవేదనను కోర్టులో అందరికీ తెలుపుకున్నాడు. అతని ఆవేదనకు కోర్టులో ఉన్న వారంతా అశ్చర్యపోయారు.

అంధ్రుడే ఆవకాయ

'అంధ్రుడే ఆవకాయ — ఆవకాయయే అంధ్రుడు' అనిపిస్తారు. అలాంటప్పుడు, ఆవకాయకు సాహిత్య గౌరవం ఎందుకు లభించకూడదు? ... అని పుట్టపూర్తి నారాయణ 'ఆవకాయ—అమరత్వం' అనే రచన చేసి ఆ లోటు తీర్చారు. ఆవకాయ రుణం తీర్చుకున్నారు. తెలుగు ఇల్లాళ్ళ ''ఆవకాయిజం'' గురించి చెబుతూ రచయిత — ''ఆవకాయ అంధ్రుల పాలిట పెన్నిధి. కులమత వివక్షతలేని సెక్యులర్ పచ్చడి — పిండీ మధురం, ముక్కా మధురం, — పూటా మధురం, పెరుగా మధురం — చర్మం మధురం, స్మరణం మధురం'' అని అంటాడు ఈ వ్యాసంలో.

ఇది ఇట్లా ఉండగా, ఒకాయన 'చారు' (రసం) మాత్రం ఏం తీసిపోయిందని— దాని మీద వ్యాసం వ్రాసి ఊరుకున్నాడు.

''ఈ 'చారు' సంస్కృత 'సార' శబ్దం నుంచి పుట్టిందనే వాదం ఉంది. సారః — సారు చారు— అంటూ మన నిమంటూకారులు కొందరు దీనిని సార శబ్దభవంగా పేర్కొన్నారు. తమిళ, కన్నడ, మలయాళాలలో ఇది చారు, సారు, అని బండి 'ఉ'లో ఉండడం దీని సంస్కృతేతర తత్వాన్ని నిరూపిస్తున్నది. ఒకప్పుడు దీపాల వీరయ్య శాస్త్రిగారు, శ్రీ రాం వీరబ్రహ్మ కవి గారు ఇది శకట రేఫాంతరమా, సారు రేఫాంతరమా, అని వివరించుకోవడం సాహిత్య లోకానికి తెలుసు.'' అంటూ చారు పుట్టు పూర్వోత్తరాలను వివరించారు. తిరుమల రామచంద్రగారు తమ 'నుడి నానుడి' రచయిత్రి భాష కలకండ లాగా ఉండి ఆమె గురువుగారు, మల్లాది రామకృష్ణశాస్త్రి గారిని జ్ఞాపకం చేస్తుంది.

పురాణం సీతగారి 'ఇల్లాలి ముచ్చట్ల'లో కనబడేవి గడుసరి అయిన ఒక ఇల్లాలి స్వగతాలు. పరగతాలున్నూ. సీతగారి 'ఇల్లాలి సొమిలిజం' బహిరమైన 'వంటింటి విజ్ఞానం' వంటలెక్కువయిల్.

ఒక్కొక్కప్పుడుమగమహారాజుకు చిరాకు ముంచుకొస్తే ''ఛీ ఛీ సిరియల్దానా'' అని కసురుతా దనుకోండి. ఏది ఏమయినా ''పెన్సిలు, కాగితం తీసుకురండి మొగుళ్ళ పెంపకం గురించి చెబుతాను'' అంటుంది కబర్ల పాగయిన ఆ ఇల్లాల

భార్యా భర్తల పోట్లాటే పాట కచ్చేరీ

ఇంటావిడలో పోట్లాటను మునిమాణిక్యంవారు ఎంత రమణీయంగా వర్ణిస్తారో మాదండి ''మొగుడూ పెళ్ళాం దెబ్బ లాడుకుంటూ ఉంటే చూడ ముచ్చటగా ఉంటుంది. ఇరుగు పొరుగు వాళ్ళకు చక్కటి సంగీతం వింటున్నట్లుగా ఆనందంగా ఉంటుంది. ఇందులో భార్యది గాత్ర సంగీతం. ఇంట్లో అత్తగారు ఉన్నదా అంటే, ఆమెఅప్పుడప్పుడుముక్తాయింపుగా మృదంగం వాయిస్తుంది. భార్య పాడే పాటకు ఆమె సోదరి, తమ్ముడు, వంత పాడుతారు. అప్పుడు మధురమైన సంగీతం పుట్టుకొస్తుంది. భర్త ఈ పాటగాళ్ళకు ఎదురు కూర్చునితలఊపుతూ ఆనందిస్తూ ఉండాలె. లేకపోతే ఫిడేలు తీసుకొని ఆమెకు తోడుపడాలె''

సూర్యోపాసన-శిల్ప వైభవం

సూర్యభగవానుని ఆరాధన విధానమే యుగం నుండే ప్రారంభమైంది. అనాదిగా మానులు అనేవారు ఉత్తర హిందూస్థానంలో విపరీతమైన సూర్యోపాసకులుగా ప్రసిద్ధులు. తెలుగు. పారసీయులైన మాగులుకూడా ''మిత్ర'' దేవతకు శిష్యులే. వారికి, వీరికి సంబంధముందనే విషయం తెలియవస్తూ ఉంది.

సూర్యభగవానునకు కైంకర్యం అంటూ ఆలయాన్ని ఆదిత్య భవనంగా మన దేశపు పిలుస్తూ ఉన్నారు. ఆగమ శాస్త్రీయ్యా సూర్యవిగ్రహాన్ని నవగ్రహాల మధ్యలో ప్రతిష్ఠిస్తారు. ఈ మహార్తి తూర్పు ముఖం కేసి ఉంటుంది. ప్రసిద్ధ ప్రాచీన ఇజాలయాలందు సర్వ సామాన్యంగా నవగ్రహ మండపాలు చోటు చేసుకొని ఉంటాయి. లోక బాంధవుడైన సూర్యుడు రక్తవర్ణదేహంతో ఎర్రని పూలను ధరించి, విలువైన ఆభరణాల్ని కల్గి, స్థానక స్థితిలో (నిల్చొన్న భంగి) ఏకచక్ర రథ రూఢుడై ఉంటాడు. సప్తాశ్వాలు పూన్చిన రథం ఆయనది. అరుణుడు (గరుత్మంతుని తోడరుడు) రథచోదకుడు. సూర్యభగవానుని ద్విహస్తాలను పద్మాలు అలంకరించి ఉంటాయి. సూర్యభగవానుడు కళింగ దేశుడుగను, క్షాత్రవంశీయుడు గను,కళ్యవ క్షుహోముని తనయుడు గను వర్ణితుడైనాడు. ఈ దేవుని చిహ్నం సింహార్యజం.

దండం పింగళ, అతి పింగళ అనే సహోదరులు అనవరతం ఆదిత్యుని అంటి పెట్టుకొని ఉంటారు. ఈతని తనయులు దేవంత, అశ్వని, యమ, ద్వంద్వమనువులు. దేవేరులైన రజని (సంధ్య), స్వర్ణి, ఛాయ, సువర్చల సూర్యశిల్పాలలో కొన్ని చోట్ల తావు చేసుకొని ఉన్నారు. పూర్వపరమైన సూర్యయంత్రం శక్తి దేవాలయాలలో స్థానం పొందింది. సూర్యభగవానుడు ద్వాదశ ఆదిత్యమూర్తులుగా ప్రాముఖ్యం గడిగినాడు. ధాత్రి, మిత్ర, అర్యమన్, రుద్ర, వరుణ, సూర్య, భాగ, వివస్వన్, ఇంద్రుడు, సవితృ, త్వష్ట్రి, విష్ణు మొదలైనవే ఇవి.

విశ్వ విఖ్యాతిగాంచిన కోణార్క సూర్య దేవాలయంపేరు వినని భారతీయులుండరు. ఒరిస్సా రాజధాని అయిన భువనేశ్వరానికి 64కిలోమీటర్ల దూరం. దీనికనికి పురాణకాలంకు చెందినా, ఆధునిక యుగంలో లభించిన శిలాశాసనం వల్ల గాంగవంశ రాజైన మొదటి నరసింహవర్మ (క్రీ. శ. 1238—64) దేవాలయం పునరుద్ధరణ చేసినట్లు తెలుస్తుంది.

1200 మంది అజ్ఞాత శిల్పులు నైపుణ్యతో 12 సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేసి ఈ దేవాలయాన్ని నిర్మించారు. నిర్మానుష్యమైన సముద్ర పైకత ప్రదేశంలో నిర్మించిన ఈ ఆలయం నేడు శిథిలావస్థలో ఉన్నా, ఆ నాటి శిల్పుల భావగరిమను, కళా నైపుణ్యాన్ని వెల్లడిస్తూ ఉంది. ఇరువైనాలుగు రథ చక్రాలతో, సప్తాశ్వాలతో ఉండే సూర్యరథాకారంలో ఈ దేవళం సుందరంగా నిర్మితమైనది. సూర్యదేవుని సప్తాశ్వాలవారంలోని ఏడు రోజులనిన్నీ, రథానికగల 24 చక్రాలు సంవత్సరం లోని 24 పక్షాలన్నీ, ఒక్కొక్క చక్రంలోని ఎనిమిదేసి ఆకులు ఎనిమిదేసి ''ప్రహర''లనీ వర్ణించారు. రాత్రింబగళ్ళ కాలాన్ని ప్రాచీన భారత జ్యోతిశ్శాస్త్రజ్ఞులు ఎనిమిది ప్రహరాలుగా విభజించారు. ఇచ్చట గల వివిధాలైన శిల్పసంపద భారత శిల్ప సృజనాత్మకశక్తికి చక్కని నిదర్శనాలు. మూలవిరాట్టుకైన సూర్యభగవానుడు ఛాయాదేవి విగ్రహాలను, ఇంద్రాణిడుకు తరలించారు ఆంగ్లపాలన కాలంలో.

కోణార్కానికి దాపున గల ''నవగ్రహపాట మనే ఏకశిలా పర్వతమంలో 1.8 మీటర్లు (6 అడుగులు) ఎత్తుగల సుందర రవినారాయణుని విగ్రహం పదిలంగా ఉంది.

ఇక్కడే శిథిలావస్థలో ఉన్న రామచండి ఆలయముంది. అశ్వారూఢుడై నడుస్తూ ఉన్న సూర్యనారాయణ ని సుందర విగ్రహం, పద్మపూర్ణంగా వికసించిన పద్మశిల్పం చూడ ముచ్చటగా ఉన్నాయి. భువనేశ్వర్‌కు 64 కిలోమీటర్ల దూరంలోనే పూరీ దేవాలయం ఉంది. దీనికి సుమారు 3½ కిలోమీటర్ల దూరంలో ''సుందిచమందిరం'' పద్మమార్తాండ కుండం ఉంది.

తెలుగునాట కూడా అనాదిగా సూర్యారాధన ఉంది. దేవాలయ నిర్